ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 16.08.2025 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. అమెరికా, రష్యా దేశాధినేతల మధ్య అలాస్కాలో జరిగిన చర్చలు సానుకూల వాతావరణానికి దోహదపడతాయని భారత్ ఆశాభావం వ్యక్తం చేసింది.
2. చైనా విదేశాంగ మంత్రి, కమ్యూనిస్ట్ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు వాంగ్ యి తన రెండు రోజుల పర్యటన నిమిత్తం ఎల్లుండి భారత్ చేరుకుంటారు.
3. బీహార్ లోని ససారం నుండి ఓటు హక్కుల యాత్రను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధి రేపు ప్రారంభిస్తారు.
4. రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున యావత్ పాలనా యంత్రాంగం అత్యంత అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

**EVE INDIA-TRUMP-PUTIN OVERALL**

ప్రపంచ శాంతి స్థాపన దిశగా అమెరికా , రష్యా అధ్యక్షులు తీసుకున్న చొరవను భారత్ స్వాగతించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య అమెరికా లోని అలాస్కాలో జరిగిన శిఖరాగ్ర సమావేశంపై మన దేశం సానుకూలంగా స్పందించింది. ఇరు దేశాధినేతల నాయకత్వ పటిమను ప్రశంసిస్తూ , ఈ చర్చలు సానుకూల వాతావరణానికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేసింది. ఉక్రెయిన్ దేశంలో కొనసాగుతున్న వివాదానికి వీలైనంత త్వరగా ముగింపు పలకాల్సిన అవసరం ఉందని భారత్

స్పష్టం చేసింది . ఇందుకు చర్చలు , దౌత్యపరమైన మార్గాలే అత్యంత కీలకమని పునరుద్ఘాటించింది. అలస్కా సమావేశంలో ఇరు దేశాల మధ్య జరిగిన చర్చల్లో పురోగతిని భారత్ అభినందిస్తున్నట్లు భారత విదేశాంగ శాఖ ఈరోజు ఒక ప్రకటన లో పేర్కొంది. ప్రపంచంలోని రెండు అతిపెద్ద శక్తుల మధ్య సంప్రదింపులు జరగడం అంతర్జాతీయంగా శాంతియుత వాతావరణాన్ని బలోపేతం చేస్తుందని విదేశాంగ శాఖ అభిప్రాయపడింది. ఎలాంటి సమస్యనైనా సామరస్యపూర్వక చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చనే విధానానికి భారత్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా స్పష్టం చేసింది.

**NSD**

## CHINA FM VISIT

చైనా విదేశాంగ మంత్రి, కమ్యూనిస్ట్ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు వాంగ్ యి తన రెండు రోజుల పర్యటన నిమిత్తం ఎల్లుండి భారత్ చేరుకుంటారు. మన దేశ జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఆహ్వానం మేరకు ఆయన ఈ పర్యటన చేస్తున్నారు. భారత ప్రత్యేక ప్రతినిధి దోవల్ తో 24వ ప్రత్యేక ప్రతినిధుల చర్చల్లో ఆయన పాల్గొంటారు. కాగా, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ చైనా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో జరిపే ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొంటారు.

**NSD**

## BIHAR RAHUL YATRA

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, లోక్ సభ లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ బీహార్ ససారం నుండి ఓటు హక్కుల యాత్రను రేపు ప్రారంభిస్తారు. బీహార్ లోని 25 జిల్లాల మీదుగా 16 రోజుల పాటు ఈ యాత్ర సాగుతుంది. ఈ సందర్భంగా సుమారు 13 వందల కిలో మీటర్ల వరకు రాహుల్ గాంధీ యాత్ర జరుగుతుందని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు అఖిలేష్ ప్రసాద్ సింగ్ మీడియా ప్రతినిధులకు తెలిపారు. రాష్ట్రీయ జనతాదళ్ సహా ఇండియా కూటమి నాయకులు, తేజస్వీ ప్రసాద్ యాదవ్ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని

ఆయన తెలిపారు. సవరించిన ఎన్నికల జాబితాలో వివాదాస్పద అవకతవకలపై ఈ యాత్రలో ప్రధానంగా దృష్టి సారించనున్నట్లు అఖిలేష్ ప్రసాద్ సింగ్ తెలిపారు.

**NSD**

**JAISHANKAR-KOREAN FM**

మరోవైపు, భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్, దక్షిణ కొరియా విదేశాంగ మంత్రి చో హ్యూన్ తో ఈరోజు న్యూఢిల్లీలో చర్చలు జరిపారు. ఇరువురు నాయకులు వాణిజ్యం, తయారీ, సముద్ర యానం, తదితర రంగాల్లో ద్వైపాక్షిక సహకార పురోభివృద్ధికి సంబంధించి అంశాలపై చర్చించారు. కృత్రిమ మేధా, సెమీ కండక్టర్లు, పరిశుద్ధ ఇంధనం, రక్షణ వంటి అత్యాధునిక రంగాలలో కొత్త అవకాశాలపై చో హ్యూన్ చర్చించినట్లు జైశంకర్ తెలిపారు. ఇండో పసిఫిక్ ప్రాంతం, ప్రస్తుత భౌగోళిక పరిస్థితులను గురించి ఈ సమావేశంలో ప్రస్తావించారు.

**NSD**

**REV. ADD DAY TRUMP-PUTIN MEETING**

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ను సోమవారం కలుస్తానని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ తెలిపారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ తో జరిగిన చర్చల వివరాలను ట్రంప్ తనకు ఫోన్ ద్వారా తెలియజేసినట్లు జెలెన్ స్కీ పేర్కొన్నారు. అలాస్కా నుండి వాషింగ్టన్ కు జరిపిన తిరుగు ప్రయాణంలో నాటో నేతలు జెలెన్ స్కీ తో సుదీర్ఘ కాలం పాటు ఫోన్ ద్వారా ముచ్చటించినట్లు అమెరికా వైట్ హౌజ్ తెలిపింది.

**NSD**

**బ్రేక్**

**TRIBUTES:**

మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారి వాజ్ పేయికి దేశ రాజధానిలోని సదైవ్ అటల్ స్మారక స్థలి వద్ద రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు శ్రద్ధాంజలి ఘటించారు. కేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్, జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, గజేంద్రసింగ్ షెకావత్, లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా, పలువురు ఇతర ప్రముఖులు నివాళి అర్పించిన వారిలో ఉన్నారు.

**NSD**

**బండి సంజయ్**

కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో  కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పార్టీ నేతలతో కలిసి వాజ్ పేయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భారత దేశ వైభవాన్ని, విలువలను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు  వాజ్ పేయి అని సంజయ్ అన్నారు.

**పిటిసి, కరీంనగర్**

**BJP:**

మాజీ ప్రధానమంత్రి అటల్ బీహరి వాజ్ పేయ్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ బిజెపి రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా పలు కార్యక్రమాలు ఏర్పాటయ్యాయి. హైదరాబాద్, నాంపల్లిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో అధ్యక్షుడు రామచందర్ రావు, వాజ్ పేయ్ పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వాజ్ పేయ్ దార్శనిక నాయకత్వంలో మన దేశం ఆర్థికంగా, వ్యూహాత్మకంగా ప్రపంచ శక్తిగా ఎదిగిందని తెలిపారు.

**PN**

**AMRIT UDYAN:**

ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ ప్రాంగణంలోని ఎస్టేట్ లో ప్లుమేరియా గార్డెన్, బన్యన్ గ్రోవ్, బబ్లింగ్ బ్రూక్ లను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు ప్రారంభించారు. రాష్ట్రపతి భవన్ ఉద్యానంలో

ఇకపై ఇవి భాగంగా ఉంటాయని రాష్ట్రపతి సామాజిక మాధ్యమంలో తెలిపారు. ఈ అమృతోద్యాన్ ను వచ్చే నెల 14వ తేది వరకు సందర్శించవచ్చు.

**NSD**

**PARSI NEW YEAR:**

పారశీ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుభాకాంక్షలు తెలిపారు. పారశీలు అందిస్తున్న సేవల పట్ల దేశం గర్విస్తుందని సామాజిక మాధ్యమంలో తెలిపారు. నూతన సంవత్సరం సుఖ సంతోషాలను, ఆయురారోగ్యాలను సమకూర్చాలని ఆకాంక్షించారు.

**NSD**

**CM:**

రాష్ట్రంలో భారీ వర్షాల నేపధ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు అధికారులతో సమీక్ష నిర్వహించారు. భారీ వర్ష ప్రభావిత జిల్లాల్లో అధికారులను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. SDRF, NDRF బృందాలను ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో మోహరించడం జరిగిందని, జిల్లా కలెక్టర్ సమన్వయంతో ఆ బృందాలు సహాయ చర్యలు కొనసాగించాలని సూచించారు. రాష్ట్రంలో 15 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసింది. లోతట్టు ప్రాంతాలపై అప్రమత్తంగా ఉండాలని, ప్రజలను అవసరమైతే సహాయ శిబిరాలకు తరలించాలని ఆదేశించారు. చెరువులు, కుంటలు, ఇతర జలాశయాల్లో నీటి మట్టాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ నీటి విడుదల సమాచారాన్ని ఎప్పటికప్పుడు కలెక్టర్లు క్షేత్రస్థాయి సిబ్బందికి తెలియజేయాలని నీటి పారుదల శాఖ అధికారులను కోరారు.

MIDDAY

**WEATHER:**

తెలంగాణ వ్యాప్తంగా రాగల 48 గంటల్లో అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆదిలాబాద్, కొమరమ్ భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, భద్రాద్రీ కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, ములుగు జిల్లాల్లో రాగల 24 గంటల్లో అక్కడక్కడా అత్యంత భారీ వర్షం కురవ వచ్చునని తెలిపింది. భద్రాద్రీ కొత్తగూడెం, హనుమకొండ, మహబూబాబాద్, ములుగు, వరంగల్ జిల్లాల్లో రేపు కూడా పలు చోట్ల అత్యంత భారీ వర్షం కురవవచ్చునని పేర్కొంది.

**PN**

**KGS EP-II 16-08-25**

**EVE INDIA-TRUMP-PUTIN OVERALL**

India today welcomed the summit between U.S. President Donald Trump and Russian President Vladimir Putin in Alaska, calling their leadership in the pursuit of peace highly commendable. In a statement, India's Ministry of External Affairs praised the progress made in the talks and reiterated that dialogue and diplomacy remain the only path forward. The ministry added that the world is looking for an early end to the conflict in Ukraine.

U.S. President Donald Trump suggested today that Ukraine consider a deal with Russia to end the war, citing Russia's considerable power. His comments followed a nearly three-hour meeting with President Vladimir Putin in Alaska on Friday, the first U.S.-Russia summit since Russia's invasion of Ukraine in February 2022. Trump also indicated that both leaders agreed direct peace negotiations, rather than a ceasefire, were the best path forward, signaling a shift from Ukraine and its allies' prior position.

Putin expressed hope that the discussions would bring them closer to peace in Ukraine. Ukrainian President Volodymyr Zelensky stated he would meet Trump in Washington on Monday and that Trump had briefed him on the summit's key outcomes during a phone call as the U.S. president returned from Alaska.

The White House confirmed Trump also spoke with NATO leaders

after his call with Zelensky. Meanwhile, European leaders, including French President Macron, German Chancellor Merz, U.K. Prime Minister Starmer, and Italian Prime Minister Meloni, held a discussion with Zelensky to review the information shared by Trump. Polish Prime Minister Tusk said they jointly prepared a statement based on the debrief.

**JPG/CB/NET/ 1620Hrs**

**KGS:MEENU EP-I 16.08.2025**

**BIHAR RAHUL YATRA**

Senior Congress leader and Leader of Opposition in the Lok Sabha, Rahul Gandhi, is set to launch the “Vote Rights Yatra” tomorrow from Sasaram, Bihar. The yatra, which will continue for the next 16 days, will pass through 25 districts of the state. Former Pradesh Congress Committee President Akhilesh Prasad Singh, addressing a press conference in Patna today, said that the yatra will cover a distance of about 1,300 kilometres.

He said leaders of the INDIA alliance, including Rashtriya Janata Dal, leader Tejashwi Prasad Yadav, will also take part in it. Mr. Singh stated that during this march, the alleged irregularities in the special intensive revision of the electoral roll will be highlighted.

**S/B AKHILESH PRASAD SINGH**

**<><><>DHARMENDRA KUMAR RAI/PATNA/MAIL/1646HRS.**

**KGS EP-I 16-08-2025**

**JAISHANKAR-KOREAN FM**

External Affairs Minister Dr S Jaishankar held a bilateral meeting with his South Korean counterpart, Cho Hyun, in New Delhi today. In a social media post, Dr Jaishankar said that the two leaders engaged in productive discussions aimed at advancing bilateral cooperation in areas including trade, manufacturing, maritime, and people-to-people exchanges. He said, they also explored new opportunities in emerging sectors, including artificial intelligence, semiconductors, clean energy, and defence. The Minister noted that they also exchanged views on the Indo-Pacific region and current global developments. During the meeting, Dr Jaishankar also

expressed appreciation for the deepening convergences and expanding engagement between the two countries as they mark the 10th anniversary of their Special Strategic Partnership.

**SAKLEN/1627**

**KGS EP-I 16/08/2025**

**CHINA FM VISIT**

Chinese Foreign Minister and Member of the Politburo of the Communist Party of China Wang Yi will be on a two day visit to India from Monday. He is visiting India at the invitation of National Security Advisor Ajit Doval. During the visit, the Chinese Foreign Minister will hold the 24th round of the Special Representatives' Talks on the India-China boundary question with India's Special Representative Mr Doval. External Affairs Minister Dr S Jaishankar will hold a bilateral meeting with his Chinese counterpart.

**<><>ANUPAM/1518**

**CM:**

The Chief Minister Revanth Reddy in the backdrop of India Meteorological Department (IMD) predicting heavy rains in the State, held discussions with senior officials today. He ordered officials from 15 districts to remain alert. He said SDRF and NDRF teams have already been deployed in the rain-affected districts, and asked the teams to carry out relief operations in coordination with district collectors. Officials were asked to remain vigilant and to shift families from low-lying areas to relief camps. Irrigation department officials and staff were told to continuously monitor the water levels in reservoirs, tanks, and ponds, and to provide prior intimation to collectors and field-level staff before releasing water. Anticipating the rise in seasonal diseases due to water stagnation and mosquito breeding amid heavy rains, the Chief Minister asked the municipal, urban and rural sanitation staff to carry out cleanliness drives without interruption. The Telangana health department has been asked to ensure that all medicines are available and to conduct medical camps wherever required.

MIDDAY

**WEATHER:**

The Meteorological Centre, Hyderabad, has warned of very heavy to extremely heavy rainfall at isolated places in Telangana over the next 48 hours. In its forecast issued today, the Met office said extremely heavy rainfall is likely at isolated places in Adilabad, Komaram Bheem Asifabad, Mancherial, Bhadradri Kothagudem, Jayashankar Bhupalpally, Mahabubabad and Mulugu districts during the next 24 hours. Similar conditions are expected in Bhadradri Kothagudem, Hanumakonda, Mahabubabad, Mulugu and Warangal districts tomorrow. Heavy to very heavy rainfall is also likely at isolated places in Hanumakonda, Jagtial, Karimnagar, Khammam, Nirmal, Peddapalli, Suryapet and Warangal districts in the next 24 hours. During the last 24 hours, extremely heavy rainfall was reported at isolated places in Mulugu district, while heavy to very heavy rainfall occurred in several districts the MET office added.

PN

**BJP:**

The Bharatiya Janata Party (BJP) paid tributes to the former Prime Minister Atal Bihari Vajpayee on his death anniversary across the State today. State BJP President Ramchander Rao garlanded Vajpayee's portrait at a function held at the party's State Headquarters at Nampally in Hyderabad. Speaking on the occasion, he hailed Vajpayee as a visionary leader whose tenure marked India's rise as a global power, both economically and strategically.

PN